తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
10 జూన్ 2026
పేజీలు - 8





## స్నానానికి దిగిన ముగ్గురు అన్నదమ్ములు గల్లంతు

- బాసర గోదావరిలో విషాదం



బాసర, జూన్ 09 (జనంసాక్షి) : నిర్మల్ జిల్లా బాసర గోదావరి నది తీరం మరోసారి విషాదఛాయల్లో మునిగింది. మంగళవారం పుణ్యస్నానానికి వెళ్లిన ముగ్గురు అన్నదమ్ములు గోదావరిలో గల్లంతైన ఘటన బాసరలో తీవ్ర విచారం నింపింది.గల్లంతైన వారు హైదరాబాద్ కాచిగూడ చప్పల్ బజార్ కాలనీకి చెందిన చంద్రశేఖర్ (38), రాంచందర్ (36), మల్లేష్ (31)గా గుర్తించారు. స్నానం చేస్తున్న సమయంలో అనుకోకుండా లోతైన నీటిలోకి వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది.

వార్త మెయిన్ 12లో

# నిరంతరం ప్రజల కోసమే పని చేస్తున్నాం

### పన్నులు పెంచలేదు.. అప్పులు తీర్చుతున్నాం..

- కనురెప్ప పాటు కరెంట్ పోకుండా 18,546 మెగావాట్ల రికార్డు డిమాండ్ అధిగమించాం
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

వార్త మెయిన్ 3లో



## రైతులకు నాణ్యమైన విత్తనాలనే అందించాలి

- ఎరువులు, విత్తనాలపై అధిక ధరలు వసూలు చేయరాదు
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



సోన్, జూన్ 9 (జనంసాక్షి) : రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. సోమవారం సాయంత్రం సోన్ మండల కేంద్రంలోని బాలకిషన్ ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని ఎరువులు విత్తనాల స్టాక్, క్రయ విక్రయాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. రిజిస్టర్ లలోని వివరాలను ఆన్లైన్ వివరాలతో సరిపోల్చారు. క్రయవిక్రయాలకు సంబంధించిన రికార్డుల న్నీ పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. రికార్డుల్లో తేడాలు ఉండరాదన్నారు. పలు కంపెనీల విత్తనాల లేబుళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎట్టి పరిస్థితుల్లో నకిలీ విత్తనాలను అమ్మరాదని హెచ్చరించారు. రైతులకు నాణ్య మైన విత్తనాలు మాత్రమే అమ్మాలని అన్నారు. రైతుల నుంచి విత్తనాలు, ఎరువులకు నిర్దేశించిన ధర కన్నా ఎక్కువ డబ్బులు వసూలు చేయరాదని చెప్పారు. రైతులు కొనుగోలు చేసిన వాటికి తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. ఎరువులు విత్తనాల కృత్రిమ కొరత సృష్టించినా, నకిలీవి అమ్మినా, అధిక ధరకు అమ్మినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంతకు ముందు డిసిఎంఎస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అందివ్వాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, తహసిల్దార్ సంతోష్, వ్యవసాయ, రెవెన్యూ తదితర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం

- 24 అంతస్తుల భవనం 14 వ అంతస్తు వరకు వైద్య సేవలు
- 2200 పడకలు,500 మంది డాక్టర్లు 1000 మంది స్టాఫ్
- 56 ఎకరాల్లో హాస్పటల్ భవన నిర్మాణం
- హాస్పిటల్ ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్న పరిస్థితి



ప్రజల ఆరోగ్యాలను కాపాడే ఆరోగ్య ప్రధాయిని, ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఒక సంజీవిని, దేశంలోనే అత్యంత ఖరీదైనటువంటి వరంగల్లోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్. వరంగల్ సెంట్రల్ జైల్ స్థానంలో 56 ఎకరాల 39 గుంటల భూమిలో 2021 జూన్ 21న అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. సుమారు 1150 కోట్ల ఖర్చుతో ఈ హాస్పిటల్ నిర్మాణం జరుగుతుంది. ఇందులో 2200 పడకలు, 500 మంది డాక్టర్లు, 1000 మంది స్టాఫ్ పనిచేయనున్నారు.

*– వరంగల్ బ్యూరో, జూన్ 09 (జనం సాక్షి) :*

వార్త మెయిన్ 7లో

# ఆర్టీవో రంగారావును కలిసిన ట్రస్మా నాయకులు



**వరంగల్ ఈస్ట్, జూన్ 09 (జనం సాక్షి)** తెలంగాణ రికగ్నైజ్ డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా-వడుప్సా) వరంగల్ జిల్లా అధ్యక్షుడు చల్లా నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ట్రస్మా వరంగల్ జిల్లా నాయకులు మంగళవారం వరంగల్ ఆర్టీవో రంగారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల వరంగల్ జిల్లా రవాణా శాఖ అధికారిగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన పి రంగారావు, ఏవో, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లను కలిసిన ట్రస్మా నాయకులు వారికి పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా వడుప్సా వరంగల్ జిల్లా అధ్యక్షులు నాగర్జున రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఆర్టీవోగా వచ్చినటువంటి రంగారావు తో పాటు సిబ్బందిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు చెప్పారు. వరంగల్ జిల్లా పరిధిలో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 100 బస్సుల వరకు ఇంకా ఫిట్నెస్ కాలేదని, పూర్తిస్థాయిలో ఫిట్నెస్ చేసుకోవాలని ఆయా పాఠశాలల యాజమాన్యాలకు సూచించారు. ఈ సందర్భంగా ఆర్టీవోకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ట్రస్మా (వడుప్సా) రాష్ట్ర సలహాదారు కొమ్మినేని భూపాల్ రావు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి మచ్చిక వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి నసీరుద్దీన్, ముఖ్య సలహాదారు దండాపంతుల రామ్మూర్తి, ఉపాధ్యక్షుడు కోడూరి అశోక్ కుమార్, జాయింట్ సెక్రటరీ పంచకం నర్సయ్య, కన్వీనర్ జన్ను సంజీవ, వరంగల్ మండల జోన్ అధ్యక్షుడు సింగారపు రాజు, వర్ధన్నపేట మండల జోన్ అధ్యక్షుడు ఎర్రబెల్లి హరి కుమార్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల సురేష్, జిల్లా నాయకులు, కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులను అందించాలి



**తొర్రూరు, జూన్ 9 (జనం సాక్షి):** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అదే విధంగా అధికారులు కృషి చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తొర్రూరు తహసిల్దార్‌కు రైతాంగ సమస్యలపై ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ వానకాలం పంటకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను రైతులకు అందించాలని కోరారు. నకిలీ విత్తనాలను అందించి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టి నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఆ షాపులను రద్దు చేయాలని కోరారు. నిరుపేద ఎస్సీ,ఎస్టీలకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రైతు భరోసా డబ్బులు వెయ్యలేదని ఆరోపించారు. రైతులకు పూర్తిస్థాయిలో రైతు భరోసా అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులు పండించిన పంటలను సకాలంలో కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. రైతులకు కావలసిన ఎరువులు, పురుగుల మందులు విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. పచ్చ రొట్ట జిలుగులు, జలపగింజలను తక్షణమే రైతులకు అందజేయాలని కోరారు. ఎరువులు విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో రైతుల తరఫున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఎల్. యాకన్న, సందీప్, అజిరుద్దీన్, వెంకటేష్, రమేష్, కళ్యాణ్, బానోత్ రాందాన్, గోపాల్,మంగయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

## మండల విద్యాశాఖ అధికారిని మానుపాటి పాపమ్మ



**చెన్నారావుపేట, జూన్ 9 ( జనం సాక్షి ):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారిని మానుపాటి పాపమ్మ అన్నారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయ బృందంతో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండలంలోని నెంబర్ వన్ కాలనీ, కోపాకుల చెరువు దగ్గర ఉపాధి హామీ పని కి వెళ్లిన గ్రామస్థులు, కూలీల వద్దకు వెళ్లి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను అత్యధిక సంఖ్యలో చేర్పించాలని అలాగే ప్రభుత్వం ఇస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, నోట్ బుక్స్ ,రెండు జతల దుస్తులు , రాగి జావా విద్యార్థులకు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు.కావున గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేముల కిషోర్, ఉమాదేవి, ఆఫీసు సిబ్బంది గుళ్ళపెల్లి రాజశేఖర్, సీఆర్పీ సంపత్, మెసెంజర్ యాదగిరి, అంగన్వాడి టీచర్ విజయ, గ్రామస్థులు వీరమల్ల సుదర్శన్ రెడ్డి, చెవ్వ సంపత్, బండారి సత్యం, సరోజ, కవిత, యాకమ్మ, మల్లమ్మ, అరుణ, శ్రీదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే జరిమానా తప్పదు




**కుబీర్, జూన్ 09, (జనంసాక్షి):** కుబీర్ మండల కేంద్రంలోని వైన్స్ దుకాణాల వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే సహించేది లేదని గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవ్ హెచ్చరించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని వైన్స్ పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా వైన్స్ చుట్టుపక్కల పేరుకుపోయిన ప్లాస్టిక్ గ్లాసులు, బాటిళ్లు, ఇతర వ్యర్థాలను చూసి ఆయన యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే వైన్స్ షాప్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కార్యదర్శి ఆదేశించారు. పారిశుద్ధ్య నియమాలను పాటించని పక్షంలో భారీ జరిమానా విధిస్తామని హెచ్చరిస్తూ యాజమాన్యానికి నోటీసులు అందజేశారు. దీంతో పాటు, వైన్స్ దుకాణానికి తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగి ఉండాలని, నిబంధనల ప్రకారం వ్యాపారం నిర్వహించాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం అందరి బాధ్యత




**నల్లబెల్లి, జూన్ 09 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం అందరి బాధ్యతని తెలంగాణ దళిత ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను అజయ్ అన్నారు. నారక్కపేట ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ దండెం సంపత్ కు, పంచాయతీ కార్యదర్శి బాలుకు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం వినతి పత్రాన్ని అందజేశాడు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ ఒకటి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలకు పంపని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందకుండా గ్రామ సభలో తీర్మానం చేయాలని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల వ్యవస్థ రద్దయేంతవరకు అన్ని గ్రామాలలోనూ ఇలాంటి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

# తడి, పొడి చెత్త బకెట్ల పంపిణీ



**సారంగాపూర్ ,జూన్9(జనం సాక్షి)** సారంగాపూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం సర్పంచ్ కునేరు భూమన్న, ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి గ్రామస్థులకు తడి, పొడి చెత్త బకెట్లను పంపిణీ చేశారు. చెత్తను వేర్వేరుగా వేయడం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా రోడ్లపై చెత్త వేయకుండా పంచాయతీ ట్రాక్టర్కు లో వేసి సహకరించాలని కోరారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన బలరాం జాదవ్



**నేరడిగొండ జూన్9(జనంసాక్షి):** మండలంలోని తేజాపూర్ గ్రామనికి చెందిన సిర్ర అర్జున్ సతీమణి సిర్ర లక్ష్మి సోమవారం రోజున చనిపోయారనే విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ మంగళవారం నరోజున వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పార్డి (కే)లో గ్రామదేవతలకు ఘనంగా పూజలు



**కుబీర్, జూన్ 09, (జనంసాక్షి):** కుబీర్ మండలం పార్డి (కే) గ్రామంలో మంగళవారం గ్రామదేవతల ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ గ్రామస్తులంతా కలిసి ఈ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు ఉదయాన్నే ఇళ్లలో భక్తిశ్రద్ధలతో నైవేద్యాలను వండుకున్నారు. అనంతరం ఆ నైవేద్యాలను బోనాల రూపంలో తలపై ఎత్తుకొని, డప్పు వాయిద్యాలు, మంగళహారతుల మధ్య ఊరేగింపుగా గ్రామ దేవతల ఆలయానికి చేరుకున్నారు. మహిళల కోలాటాలు, భక్తి పాటలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక ధూపదీప నైవేద్యాలతో మొక్కులు తీర్చుకున్నారు. ముఖ్యంగా వానాకాలం ఆరంభంలో పసిపాపలకు ఎలాంటి వ్యాధులు సోకకుండా, గ్రామంలోని ప్రజలందరినీ చల్లగా చూడాలని అమ్మవార్లను వేడుకున్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి, చెరువులు కుంటలు నిండాలని గ్రామస్తులు ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాచగోని నవదీక్షిత్ ఆర్మీలో సెలక్షన్

## సిపిఎం ఎస్ఎఫ్ఐ నాయకుల సన్మానం



**బచ్చన్నపేట జూన్ 9 ( జనం సాక్షి):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ బచ్చన్నపేట మండల కమిటీ సభ్యులు నాచగోని నవదీక్షిత్ ఆర్మీలో సెలక్షన్ అయినందున మంగళవారం సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి. బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్. మండల కమిటీ సభ్యులు మినులాపురం ఎల్లయ్య. రామగల్ల అశోక్ తో పాటు ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి సమస్యలపై అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించినటువంటి నాచగోని నవదీక్షిత్ ఆర్మీలో సెలెక్ట్ కావడం ప్రజల కోసం దేశం కోసం ప్రాణ త్యాగాలను సైతం లెక్కచేయకుండా తన వంతు బాధ్యతను నిర్వహిస్తారని విద్యార్థి సంఘాలలో పనిచేస్తున్నటువంటి ఇటువంటి నాయకులు దేశ సేవ కోసం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండవుల మురళీకృష్ణ. పార్టీ నాయకులు రవి అఖిల్ , రాజేష్ , చరణ్ తేజ , శ్రీధర్,హరి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# బిర్స ముండా పోరాటం ఆదివాసీలకు ఆదర్శం

## సువర్ణ పాక వెంకట రత్నం



**గంగారం జూన్ 9 (జనం సాక్షి)** ఆదివాసి పోరాట యోధుడు ఆదివాసి హక్కులకై సంస్కృతి సంప్రదాయాల రక్షణకై బ్రిటిష్ వారితో సాయిదా పోరాటం నడిపిన ఆదివాసి పోరాట వీరుడు బీర్సాముండా 126వ వర్ధంతి కార్యక్రమాన్ని గంగారం మండలం మరగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం మాట్లాడుతూ ఆదివాసులు పై జరుగుతున్న భూస్వామ్య దోపిడి,మతమార్పిడి లకి వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో పోరాటం సాగించిన వీరుడు బిర్స ముండా అటవీపై పూర్తి హక్కు ఆదివాసులదేనని తెగించి పోరాడాడు బిర్స పోరాటం ఆదివాసులకు ఆదర్శం అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈసం సురేష్, యాప కృష్ణ తదితరులు పాల్గొని నివాళిలు అర్పించారు.

# మాదన్న పేట చెరువులో యదేచ్ఛగా మట్టి దందా



**నర్సంపేట జూన్ 9 ( జనం సాక్షి)** నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట చెరువు,దామరచెరువు ఏ కుంట అయినా టిప్పర్ల తో ట క్టర్లతో జెసిబి లతో మట్టి దందా, చెరువు లల్లో మొరం తోడుతూ ప్రకృతి వైపారీత్యాలు కల్పించేవిదంగా చేస్తున్నారని. బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి బాల్య జగన్. తెలిపారు ఆయన మాట్లాడుతూ చెరువు లో బొందలు ఏర్పాడుతున్నవి. ప్రమాదాలు జరిగిన అధికారులు ఇటువైపు చూసిన దాకాలాలు లేవు. అన్నారు ఈ తలకు వెల్లి బొద్దలు తెలియక చాలా మంది చనిపోయే ప్రమాదం ఉంది దయచేసి ఈ యొక్క మట్టిదాందా చేసే వారిమీద చట్టపరమైన చెర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నాను.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాలు

**టేకుమట్ల జూన్ 09 జనంసాక్షి** మహిళాశక్తి పథకం – మహిళా సంఘాల యాజమాన్యంలోని 553 బస్సులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఆర్టీసీ బస్సులు అప్పగించే కార్యక్రమం ఏపీఎం మంజుల ఆధ్వర్యంలో టేకుమట్ల మండలం నుండి హైదరాబాద్ భారీగా తరలివెళ్లిన మహిళలు హైదరాబాద్ పెరేడ్ గ్రాండ్ లో టేకుమట్ల మండల ధనలక్ష్మి మండల సమాఖ్య నుండి ముఖ్యమంత్రి చేతుల మీదుగా బస్సుల ప్రారంభోత్సవం కోసం హైదరాబాదుకి భారీ ఎత్తున బయలుదేరిన మహిళలు.జెండా ఊపి ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్.టేకుమట్ల సర్పంచ్ మాట్ల శ్రీనివాస్ జెండా ఊపి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీ .ఉమాదేవి,ఎంస్ ఓబీ .శ్రీజ రాణి ఎం ఎస్ ఎ .స్వాతి. విఓఎలు సుమతి.విజయ.శంకర్ కిరణ్ మిగతా విఓఏలు మహిళలు ఏఎన్ఎం,కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మలహార్ రావు 37వ వర్ధంతి



**మల్హార్, జూన్ 09(జనంసాక్షి)** మండల అభివృద్ధి ప్రధాత స్వర్గీయ బెల్లంకొండ మల్హార్‌రావు వర్ధంతి కొయ్యూర్‌లో ఘనంగా జరిపారు. కొయ్యూరు లో ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన మల్హార్ రావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు సర్పంచ్‌గా మల్హార్‌రావు మండల అభివృద్ధికి బీజం వేశారని గుర్తు చేశారు. నాగులమ్మ ఆలయం నుంచి మల్లారం తాడిచర్ల వరకు రోడ్లు నిర్మాణం కోసం అధికారులను ఎదిరించారని, ప్రజల అవసరాల కోసం ఎవరినైనా ఎదిరించవచ్చని గొప్ప సూక్తిని చాటారన్నారు. జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో పోరాటం చేసిన కొమురం భీం స్ఫూర్తితో మల్హార్‌రావు ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, అడవులు అడ్డంగా ఉన్నా రోడ్ల నిర్మాణం చేయించిన గొప్ప నాయకుడని కొనియాడారు. మల్హార్‌రావు ఆలోచనలు, ఆకాంక్షను, ఆశయాలను మండల ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రజల కోసం ఆనాడు మల్హార్‌రావు పరితపించారనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్,మాజీ మండల అధ్యక్షుడు తాజుద్దీన్, వాల యాదగిరి రావు,మహిళా అధ్యక్షురాలు పంతకాని శశికళ,సర్పంచ్ అజ్మీరా బాలాజీ నాయక్, అన్నమనేని మధుసూదన్ రావు,డిల్లీ రాజు, అజ్మీరా సమ్మన్న, సుంకు రామన్న,ఇనుముల సతీష్, ఆయుబ్ ఖాన్, రావుల మొగిలి,భద్రపు సమ్మయ్య, వేల్పుల శేఖర్,వెంకట చారి, రాజబాబు, వెంకట్, సురేష్, బూడిద సదానందం, ఇండ్ల మణి, దేవ్,రఘువరన్, మల్లేష్, పొట్ట రవి,ప్రశాంత్, మధు, శేఖర్, సురేష్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యస స్థాయిని పెంచాలి




**నెరడిగొండ జూన్9 (జనంసాక్షి):** పాఠ్య పుస్తకాలు 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మండల కేంద్రంలోని ఎంఆర్సి లో నిర్వహించి, మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో, ఎంఈవో,ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎంలు), సీఆర్పీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిఓ,ఎంఈ ఓలు మాట్లాడుతూ,విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే పాఠ్య పుస్తకాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలుచేపట్టిందన్నారు. విద్యార్థులందరూపుస్తకాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తోందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యాస స్థాయినిపెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని,తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై దృష్టి సారించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలో నడవాలంటే విద్యే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు. పాఠ్యపుస్తకాలు సకాలంలో అందడంతోప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

# మాదిగ ఉప కులాలకు విద్యను అందించడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం

- జయశంకర్ భూపాలపల్లి టేకుమట్ల మండలం ఇంచార్జ్ మంద తిరుపతి మాదిగ
- సీనియర్ నాయకులు రామ్ రామచంద్ర మాదిగ

**టేకుమట్ల జూన్ 09 జనంసాక్షి** టేకుమట్ల మండల్ అధ్యక్షులు రేణుకునుట్ల శంకర్ మాదిగ మండల్ ఎం ఎస్ పి ఇంచార్జ్ మాదుగుల వీరయ్య మాదిగ వారి ఆధ్వర్యంలో కుందన పెల్లి గ్రామంలో గో టు విలేజ్ ప్రోగ్రాం కి ముఖ్య అతిథిగా వచ్చిన మండల ఇంచార్జ్ మంద తిరుపతి మాట్లాడుతూ పేద విద్యార్థి ఎవరైనా సరే గురుకులాలలో ఎగ్జామ్ రాసి సీటు రాకున్నా ప్రైవేట్ స్కూల్లో జాయిన్ చేయడానికి అయినా మేము దగ్గర ఉండి వారిని పాఠశాలలో చేర్పిస్తామని ప్రతి పాఠశాల 100 మందికి 25% అంటే 25 మంది విద్యార్థులకు ఎస్సీ ఎస్టీలకు బీసీలకు ఉచితంగా విద్యను అందించాలని లేనిపక్షంలో పాఠశాలలో తనిఖీ చేసి వారి నడ్డి విరుస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు అంతే కాకుండా జులై ఏడో తారీఖు నాడు మండలంలోని అన్ని గ్రామాలలో ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక దినాన్ని అంతేకాకుండా ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారి జన్మదిన రోజును పురస్కరించుకొని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాదుగుల ప్రకాష్ పార్నంది రాజు అరకొండ రాజు రాకేష్ మాదుగుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడవుల రక్షణ భావి తరాలకు భద్రత



**కుబీర్, జూన్ 09, (జనంసాక్షి):** అడవులు, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అటవీ శాఖ అధికారులు పిలుపునిచ్చారు. మంగళవారం కుబీర్ మండల పరిధిలోని డోడర్న తండా-1లో గ్రామ పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామస్తులకు, అటవీ సంరక్షణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పి.లక్ష్మణ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎ.రాజేష్ మాట్లాడుతూ.. ప్రకృతి సమతుల్యత దెబ్బతినకుండా ఉండాలంటే అడవులను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. అడవుల విస్తీర్ణం తగ్గడం వల్ల వర్షపాతం తగ్గి, కరువు కాటకాలు ఏర్పడే ప్రమాదం ఉందనని హెచ్చరించారు. అటవీ ప్రాంతాల్లో అక్రమంగా చెట్లను నరకడం, వన్యప్రాణులను వేటాడటం చట్టరీత్యా నేరమని, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యానిమల్ ట్రాకర్ గోరఖ్‌నాథ్ మాట్లాడుతూ.. అడవుల్లో తిరిగే జంతువుల జాడలను గమనిస్తూ, వాటికి ఎటువంటి హాని కలగకుండా చూసుకోవాలని కోరారు. ముఖ్యంగా అడవి మంటల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వన్యప్రాణులు గ్రామాల వైపు రాకుండా ఉండేలా సహజ వనరులను కాపాడుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ చౌహాన్ బిక్కులాల్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటి ముందర మొక్కలు నాటాలని, తండాను పచ్చదనంతో నింపాలని గ్రామస్తులను కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణహిత జీవనాన్ని సాగించాలని పిలుపునిచ్చారు.

## చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వ పతనం తప్పదు

**టేకుమట్ల జూన్ 09 జనం సాక్షి** పెండెం సర్వేశం చేనేత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సిపిఐ ఎంఎల్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ టేకుమట్ల మండల కేంద్రంలో చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికులు శాంతి ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం.రాష్ట్ర అధ్యక్షులు పెండెం సర్వేశం సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్.... ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్... రామ్ చందర్ మాదిగ కార్యక్రమానికి హాజరై సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చేనేత కార్మికుల యొక్క టెండర్ విధానాన్ని రద్దు చేయాలని జీవో నెంబర్ 1 కొనసాగించాలని కార్మికుల ఉత్పత్తి చేసిన బెడ్ షీట్స్ కార్పోరేట్స్ ప్రభుత్వం టాస్క్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం గత 50 సంవత్సరాలుగా కార్మికులు తయారుచేసిన ఉత్పత్తిని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది ఇప్పుడు కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితాన్ని ఇవ్వాలి వారి డిమాండ్స్ ను పరిష్కరించకపోతే ప్రభుత్వ పతనం తప్పదని అన్నారు తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో దూడం రాములు పల్లె వేణి సంపత్ మాచర్ల రవీందర్ రాజేందర్ పెండం రాజమల్లు ఎనగంటి రాజేందర్ మాచర్ల రాజేందర్ పెంట రంజిత్ కుమార్ ఎం డి మాదర్ రేణుక వర్షిని ప్రమీల శ్రీకాంత్ మండలంలోని చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీఓను సన్మానించిన కారోబార్లు



**బచ్చన్నపేట జూన్ 9 ( జనం సాక్షి):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రానికి నూతనంగా ఎంపీఓగా బాధ్యతలు చేపట్టిన రఘురామకృష్ణను మండల గ్రామ పంచాయతీ కారోబార్లు కాళ్ల ప్రభాకర్, కొమురెల్లి శ్రీనివాస్, ముక్క నాగయ్య, టేకులపల్లి రాజు, వనం చంద్రశేఖర్, గొల్లపల్లి బాబు గౌడ్, గుజ్జుక శ్రీనివాస్, బైరెడ్డి సురేష్ కలిసి ఎంపిఓ రఘు రామకృష్ణకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీధి నాటక ఆటపాట

**గోవిందరావుపేట. జూన్. (జనం సాక్షి). 09.06.26** వీర తెలంగాణ పోరాట వీధి నాటక ఆటపాట. కార్యక్రమాన్ని మండలంలోని పసర రామాలయం వద్ద బుధవారం సాయంత్రం ప్రదర్శిస్తున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి.తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో మల్లారెడ్డి. మీడియాతో మాట్లాడుతూ భువనగిరి ప్రజానాట్యమండలి కళాకారుల నృత్య కళారూపం కళ్ళకు కట్టినట్టుగా తెలంగాణ వీర సాయుధ పోరాటాన్ని ప్రజల ముందు ఉంచుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ. జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు లు హాజరవుతున్నారు. కావున కవులు కళాకారులు విద్యార్థులు మేధావులు రైతులు మహిళలు కార్మికులు




ప్రతి ఒక్కరూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను తెలుసుకొని చారిత్రాత్మకమైన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుకుంటున్నామని అన్నారు.

## అటవీశాఖ బిట్ అధికారుల వసూళ్ల పై విచారణ చేపట్టాలి



**మహా ముత్తారం జూన్ 9 (జనం సాక్షి)** లంచాలకు మరిగి అటవీ భూమిని అమ్ముకుంటున్నా మహా ముత్తారం మండలంలోని నిమ్మగూడెం బిట్ అధికారి శ్రీకాంత్, రెడ్డిపల్లి బిట్ అధికారి అఖిల్ రెడ్డిలపై సమగ్ర విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని మంగళవారం అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటివ్ అఫ్ ఫారెస్ట్ అధికారి (సీ,సీ,ఎ,ఫ్)కి కుల సంఘాల జేఏసీ నాయకులు పిర్యాదు చేశారు.నిమ్మగూడెంలో రెండు సంవత్సరాల నుండి నాలుగు వందల ఎకరాల అటవీ భూమిని ఎకరానికి ఎంత కుదిరితే అంత చొప్పున అడివిశాఖ అధికారులు అమ్ముకుంటున్నారని ఈ భూమిపై సమగ్ర విచారణ జరిపించాలని సంబంధిత అధికారులను ఉద్యోగం నుండి తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికే అటవి శాఖలో అడ్డు అదుపు లేని అవినీతి జరుగుతుందని అన్ని అంశాలపై అటవీశాఖ కమిషనర్ ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.అజ్మీరా పూల్ సింగ్ నాయక్, పీక కిరణ్. లవుడియా తిరుపతి నాయక్, దేవేందర్, జగన్ తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ భయం పట్టుకుంది : రావుల రాంనాథ్

**నిర్మల్ రూరల్, జూన్09,(జనంసాక్షి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీ భయం పట్టుకుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ ఆరోపించారు. మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ పార్టీని, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ తో పాటు దేశ ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమై కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదని అన్నారు. రైతుల పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన అనంతరం కేంద్ర ప్రభుత్వం సేకరిస్తుందని, తెలంగాణలో వరి ధాన్యం కొనుగోలు చేయబోమని కేంద్రం ఎప్పుడూ చెప్పలేదని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జాప్యానికి కేంద్రాన్ని బాధ్యులను చేయడం తగదని పేర్కొన్నారు. బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నాయకత్వంలో చేపట్టిన "రైతు గోస -- బీజేపీ భరోసా యాత్ర" ప్రభావంతోనే అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేశారని అన్నారు. ప్రజా సమస్యలపై మహేశ్వర్ రెడ్డి నిరంతరం పోరాటం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బీజేపీ కీలక పాత్ర



పోషించిందని, రాష్ట్రం ఎవరి జాగీరు కాదని వ్యాఖ్యానించారు. ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవడంతో బీజేపీపై విమర్శలు చేస్తోందని ఆరోపించారు. గత ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఫామ్‌హౌస్‌కే పరిమితం చేసినట్లే, రాబోయే ఎన్నికల్లో సీఎం అనుముల రేవంత్ రెడ్డిని కొడంగల్‌కే పరిమితం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, నాయకులు ముత్యం రెడ్డి, రాచకొండ సాగర్, పొన్నం నారాయణ గౌడ్, జుట్టు దినేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ భీర్ష ముండా వర్ధంతి

### తుడుం దెబ్బ బోథ్ డివిజన్ అధ్యక్షులు ఆత్రం మహేందర్



**బజార్హత్నూర్ /ఇచ్చోడ 09జూన్ ( జనం సాక్షి):-** ఇచ్చోడ మండల కేంద్రంలోనీ పాతబస్టాండ్ ప్రాంతంలో ఆదివాసి స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ భీర్ష ముండా వర్ధంతిని తుడుం దెబ్బ బోథ్ డివిజన్ అధ్యక్షులు ఆత్రం మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కొడప నాగేష్ తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి, చాహకటి పవన్ కుమార్ ఆదివాసి బిర్దు గోండ్ తోటి సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి, కోట్నాక్ జంగు తుడుం దెబ్బ మండల కార్యదర్శి, సిడం హరిరామ్, సిడం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా



**రామకృష్ణాపూర్, జూన్ 09 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపును ఖండిస్తూ నేడు మంచిర్యాల కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడం ద్వారా నిత్యవసర సరుకుల ధరలు పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన గ్యాస్ ధరలతో గ్యాస్ పై ఆధారపడే చిరు వ్యాపారస్తులు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ధర్నాలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌల్, కాదండి సాంబయ్య, మామిడి గోపి, నక్క వెంకటస్వామి, మొండి, మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి గాజుల మణెక్క, నరెడ్ల కల్పన, రవీందర్, శంకర్, శ్రీనివాస్, ముకుంద రెడ్డి, రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

## బురద మయంగా మారిన రోడ్డు



**తాండూర్, జూన్ 09(జనం సాక్షి )** మంచిర్యాల జిల్లా :బెల్లంపల్లి నియోజకవర్గం తాండూరు మండలం బోయపల్లి బోర్డు నుంచి చౌటపల్లి అంకుశం వెళ్లే రోడ్డు చిన్నపాటి వర్షానికె బురదమయం అయింది. దింతో వాహనదారులు బాటసారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి బురదమయం అయిన రోడ్డును బాగుచేయించాలని ఆయా గ్రామాల ప్రజలు వాహనదారులు కోరుతున్నారుతున్నారు. అలాగే మురికి నిల్వకుండా నేషనల్ హైవే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్



**బెల్లంపల్లి, జూన్ 9, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు తెలిపారు . ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ కు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ సేవకులు పోతురాజుల తిరుపతి, బొద్దున మహర్షిత్, మనివర్షిత్, ఉప్పుట్ల బీమాశంకర్ తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

# స్క్రాప్ దుకాణాల తనిఖీ



**బెల్లంపల్లి, జూన్ 9, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలోని స్క్రాప్ దుకాణాలను మంగళవారం బెల్లంపల్లి మున్సిపల్ ఛైర్పర్సన్ దావ స్వాతి రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిబంధనలను గాలికి వదిలేసి, కనీస భద్రత ప్రమాణాలు పాటించకుండా జనావాసాల్లో స్క్రాప్ దుకాణాలు ఏర్పాటు చేశారని వార్డ్ ప్రజల ఫిర్యాదు మేరకు స్క్రాప్ దుకాణాలు తనిఖీ చేశామన్నారు. జనావాసాల్లో ఏర్పాటు చేసిన స్క్రాప్ దుకాణాల వద్ద అపరిశుభ్రత వాతావరణం నెలకొన్న నేపథ్యంలో వెంటనే స్క్రాప్ దుకాణాలను వేరే చోటికి తరలించాలని దుకాణ యజమానులకు సూచించారు. లేని పక్షంలో శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# రెవెన్యూ అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## ఆర్‌డీఓ రవీందర్



**మల్హార్,జూన్09(జనంసాక్షి)** మండల కేంద్రమైన తాడిచెర్ల లోని తహసీల్దార్ కార్యాలయంలో కాటారం ఆర్‌డీఓ డి రవీందర్ తహసీల్దార్ కె. రవికుమార్, కార్యాలయ సిబ్బంది మరియు జీపీఓ లతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాదబైనామ మరియు రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన ప్రజా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా వెనువెంటనే క్షేత్రస్థాయి విచారణ జరపాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం విచారణ పూర్తి చేసి, వీలైనంత త్వరగా నివేదికలను సమర్పించాలని సిబ్బందికి స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెరిగిన ధరలకు నిరసనగ నేడు కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా




**నస్పూర్(జనంసాక్షి):** పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల నిరసనగా నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు,ధర్నా చేపట్టడం జరుగుతుందని సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య అన్నారు.నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్,గ్యాస్,నిత్యావసర వస్తువుల ధరలు అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని,అచ్చే దిన్ వస్తాయని చెప్పి బిజెపి ప్రభుత్వం ధరల పెంపుతో సామాన్యుడు నడ్డి విరిచిందని అన్నారు.కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్లలో పన్ను రాయితీలను ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై మాత్రం పన్నుల భారం వేస్తూ ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని,పేద మధ్యతరగతి కుటుంబాలకు సబ్సిడీ పై రేషన్ వస్తువులను అందించాలని,కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్,మండల సహాయ కార్యదర్శి లింగం రవి,జిల్లా కౌన్సిల్ సభ్యులు మిరియాల రాజేశ్వరరావు,బీసీ మండల కార్యదర్శి జోగుల ఆంజనేయులు,ఇలవేణి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపునకు కట్టిబడి ఉన్న మంత్రి వివేక్



**రామకృష్ణాపూర్, జూన్ 09 (జనంసాక్షి):** మున్సిపాలిటీలో ఆర్‌ఓబి పనులు పూర్తిచేసిన కాంట్రాక్టర్ రవీందర్ కు సకాలంలో పూర్తి బిల్లులు చెల్లించే విధంగా చెన్నూరు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కట్టుబడి ఉన్నారని పట్టణ అధ్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రైల్వేగేట్ తో ఇబ్బందులు పడుతున్న ప్రజా సమస్యలను గుర్తించిన మంత్రి వివేక్ వెంకటస్వామి త్వరగతిన బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేశారని గుర్తు చేశారు. సదరు కాంట్రాక్టర్ బిల్లు చెల్లింపు విషయంలో మంత్రిపై కాంట్రాక్టర్లు అసత్య ప్రచారాలు చేయడం మానాలని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల ఫలితంగా ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల్లో బిల్లులు చెల్లించే విషయంలో కొంత జాప్యం జరుగుతుంది తప్ప సంబంధిత కాంట్రాక్టర్లకు విడుదలవారీగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు సురేందర్, సత్యనారాయణ, శ్రీనివాస్, మల్లేష్, వెంకటేశ్వర్లు, ఇబ్రహీం, నరసయ్య, సృజన, రాజేశ్వరి పాల్గొన్నారు..

# నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలి

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మిట్టపల్లి వెంకటస్వామి




**బెల్లంపల్లి, జూన్ 8, (జనంసాక్షి)** దేశంలో నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మిట్టపల్లి వెంకటస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని బాసెట్టి గంగారాం విజ్ఞాన భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా భారత్ దేశాన్ని పరిపాలిస్తూ భారతదేశ ప్రయోజనాలు, కార్మిక ప్రయోజనాలు కాలరాస్తూ బహుళ జాతి కంపెనీలకు కార్పొరేషన్లకు తాకట్టు పెడుతూ, దేశ రైతాంగాన్ని విచ్ఛిన్నం చేస్తూ, సంఘటిత అసంఘటిత కార్మికుల ప్రయోజనాలను తుంగలో తొక్కుతూ, విదేశీ కంపెనీలపై ఆధారపడుతూ, దేశ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలు చేసే కుతంత్రాలు కుయుక్తులు చేస్తుందని అన్నారు. వ్యాపారీకరణ పేరుతో ఆదానీలకు, అంబానీలకు దేశ ఖనిజ సంపదను దారదత్తం చేస్తూ దేశ ఖనిజ సంపదపై పడ్డ కార్పొరేట్ బందిపోట్లకు మోడీ కొమ్ముకాస్తున్నారని అన్నారు. అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో దేశంలో నిత్యవసర వస్తువుల ధరలు పెరగడానికి ప్రధాన కారణం బిజెపి అని, యుద్ధం సాకుతో పెట్రోల్, డీజిల్, వంటగ్యాసు ధరలను పెంచి, సామాన్యులపై భారం మోపుతుందన్నారు. ఈ కేంద్ర ప్రభుత్వ చర్యలను భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఓవైపు మనకు గ్యాస్, పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉన్నాయి అని ప్రకటనలు చేస్తూనే మరోవైపు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను పెంచుతున్నారని అన్నారు. ఇలా ధరలు పెరగడం వల్ల చిరు వ్యాపారులు తమ వ్యాపారాలు మూసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారంలోకి రాకముందు బిజెపి ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి ఇష్టారీతిన పరిపాలన కొనసాగిస్తుందని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజల తరఫున ఆలోచన చేసి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ధరల పెరుగుదలను ఖండిస్తు నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతున్నామని, అందులో భాగంగా ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, నాయకులు బొంకూరి రామచందర్, కొండు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐజేయూ విస్తృత స్థాయి జిల్లా సమావేశంలో మల్హార్ పాత్రికేయులు



**మల్హార్,జూన్ 09(జనంసాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి మాలహర్ రావు మండల పాత్రికేయులు హాజరైనారు.మంగళవారం కాళేశ్వరంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముందు యూనియన్ నాయకులు, పాత్రికేయులు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి, శుభానంద దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జరిగిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర నాయకులు గాడిపెల్లి మధు, కంకణాల సంతోష్, హెల్త్ కార్డ్ సభ్యుడు సామల శ్రీనివాస్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం సంఘం నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ నెల 29న భూపాలపల్లిలో జరగబోయే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ విస్తృత స్థాయి జిల్లా సమావేశంలో మల్హార్ రావు మండల జర్నలిస్టులు ముడితనపల్లి ప్రభాకర్, చొప్పరి రాజయ్య, పంతకాని సంపత్, చొప్పరి రాజు, లింగన్నపేట శ్రీనాథ్, రావుల ఆంజనేయులు, మూడుగూరి నాగరాజుతో పాటు ఆయా మండలాల జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్మన్ భాషా శిక్షణ ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు

### జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ

**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 9, (జనంసాక్షి)** తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్, ఉపాధి శిక్షణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అందిస్తున్న జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల ఇల్లందు క్లబ్ లో రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద చేతుల మీదుగా శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, జర్మనీ తో పాటు ఇతర యూరోపియన్ దేశాలలో ఉపాధి అవకాశాలను పొందేందుకు అవసరమైన భాషా నైపుణ్యాలను అభ్యర్థులకు అందించడం జరుగుతుందని, జర్మన్ భాషలో ప్రాథమిక, మధ్యస్థాయి పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలకు సన్నద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. విదేశీ ఉపాధి అవకాశాలపై ఆసక్తి కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తేది: 10-06-2026 న ఉదయం 10 గంటలకు జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల ఇల్లందు క్లబ్‌లో రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద జర్మన్ భాష శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తారని తెలిపారు .

## బదిలీపై వెళ్తున్న పంచాయతీ సెక్రటరీకి ఆప్యాయ సన్మానం



**దిలావర్పూర్, జూన్ 9, (జనం సాక్షి):** దిలావర్‌పూర్ మండలంలోని బన్సపెల్లీ గ్రామపంచాయతీ సెక్రటరీగా పనిచేసి బదిలీపై వెళ్లనున్న ప్రవళిక కు గ్రామ సర్పంచ్ మల్లేష్ , ఉప సర్పంచ్ గడ్డం ముత్యం ల ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీ సెక్రెటరీ గా ఉత్తమ సేవలు అందించి, గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందించారని, అందరితో కలుపుగోలుగా ఉంటూ అభివృద్ధే ధ్యేయంగ సేవలందించారని కొనియాడారు. అనంతరం ప్రవళిక మాట్లాడుతూ,,,, తనకు ఈ ఉద్యోగం వచ్చిన రోజు నుండి ఇదే గ్రామంలో పనిచేసే అవకాశం రావడం, నా విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి బిడ్డ గా సహాయ సహకారాలు అందించారని, ఈ గ్రామాన్ని విడిచి వెళ్ళడం బాధగా ఉన్న ఉద్యోగరీత్యా తప్పడం లేదని భావోద్వేగశీ చెందారు. ఈ కార్యక్రమంలో నూతనంగా వచ్చిన పంచాయతీ సెక్రెటరీ సౌందర్య, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తా

### బిఎస్పి జిల్లా అధ్యక్షుడు ముల్కల రాజేంద్ర ప్రసాద్



**బెల్లంపల్లి, జూన్ 9, (జనంసాక్షి)** బిఎస్పి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తామని బిఎస్పి జిల్లా అధ్యక్షుడు ముల్కల రాజేంద్ర ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయన బెల్లంపల్లి పట్టణంలో పర్యటించారు. రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రం శేఖర్ ఆదేశాల మేరకు విస్తృత పర్యటనకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. బూత్ కమిటీలు, సెక్టార్ కమిటీలు ఏర్పాటుతో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బిఎస్పి ముందుంటుందని అన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బోయినపల్లి సంతోష్ కుమార్, బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జిలు గోలేటి నారాయణ, గోమాస బ్రహ్మానందము, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఏఎస్ఐ రాజమౌళి



**తాండూర్, జూన్ 08( జనం సాక్షి )** మంచిర్యాల జిల్లా : తాండూర్ మండలం ఐబీలో మంగళవారం రోజున ఆటో డ్రైవర్లకు సైబర్ క్రైమ్, ట్రాఫిక్ నియమాలపై పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ రాజమౌళి మాట్లాడుతూ.. డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రాజు నాయక్, లింగయ్య ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు



**ములుగు ప్రతినిధి, జూన్ 09(జనంసాక్షి).** ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమ -10 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగు లో జరుగుతున్న ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని సందర్శించి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో 10 సంవత్సరాలలో నిపుణులైన డాక్టర్లు తో నాణ్యమైన వైద్య సేవలతో, గర్భిణీ స్త్రీ నుండి ప్రసవం వరకు సేవలు అందించడంతో మాతృత్వ మరణాల నిష్పత్తిలో 43 పాయింట్లు తగ్గుదల జరిగిందని, ఈ 10 సంవత్సరాలలో 7.5 కోట్లకు పైగా గర్భిణులకు ప్రసూతి పూర్వ వైద్య పరీక్షలు పొందారని, 1.2 కోట్ల అధిక ప్రమాద గర్భధారణలను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించామని తెలిపారు. "ఆరోగ్యకరమైన, బలమైన తల్లులు- శక్తివంతమైన భారతదేశం" అనే నినాదంతో ఈ సంవత్సరం ఈ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమం పట్ల గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలతో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని గర్భధారణ అయిన 12 వారాల లోపే నమోదు చేసుకొని రెండవ మరియు మూడవ ట్రైమిస్టర్ల వైద్య సేవలో నిపుణులైన డాక్టర్లు తో వైద్య పరీక్షలను నిర్వహించి, వారికి అల్ట్రాసౌండ్ పరీక్షలు అధిక ప్రమాద గర్భధారణ గుర్తించి హై రిస్క్ గర్భిణీల వ్యక్తిగత పర్యవేక్షణ సురక్షిత ప్రసవం వరకు ఆరోగ్య కార్యకర్తలతో మరియు ఆశా కార్యకర్తలతో ఫాలోఅప్ చేస్తున్నామని, ప్రసవ సమయంలో గర్భిణీ స్త్రీలకు రవాణా సౌకర్యాన్ని కల్పించి సురక్షిత ప్రసవం అయ్యేటట్లు చూస్తున్నామని డిఎం అండ్ హెచ్ఓ గోపాల్ రావు తెలిపారు. జిల్లా తల్లి ఆరోగ్యం మరియు పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం ప్రతినెల 9వ తేదీన అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలో నిర్వహిస్తున్నామని, గర్భిణీ స్త్రీ నమోదు అయిన వెంటనే వారికి అవసరమైన అన్ని రకాల రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించి వారికి ఐఎఫ్ఏ మాత్రలు మరియు కాల్షియం సప్లమెంటరీ మందుల పంపిణీ గావించి వారికి టిడి టికాను ఇచ్చి వారికి పోషకాహారం, సమతుల్య ఆహారం, కుటుంబం నియంత్రణపై ఆరోగ్య కార్యకర్తలు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంపై ఇంకా విస్తృతంగా గ్రామాలలో ఆరోగ్య సిబ్బందితో కార్యక్రమాలు నిర్వహించుటకు ప్రణాళికలను తయారు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మెటర్నటీ డాక్టర్లు డాక్టర్ శ్వేత, డాక్టర్ నీత, డాక్టర్ మలిహ, ఆర్ఎంఓ ప్రేమ్ సింగ్, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ సంపత్, ఆరోగ్య కార్యకర్త రవీందర్ మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఘన నివాళి

- ఉద్యమాలతో హక్కు సాధ్యం. • రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



**నూగూర్ వెంకటాపురం జూన్ 9(జనం సాక్షి ):-** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లోని కమ్మరిగూడెం గ్రామంలో భగవాన్ బిర్సా ముండా వర్ధంతి సభ జీఎస్ పిములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ ఘనంగా నిర్వహించారు . ఈ సంధర్భంగా జిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి హాజరై, భగవాన్ బిర్సా ముండా చిత్ర పటానికి పూలవేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆదివాసులతో సమావేశమై పూనెం సాయి మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం జూన్ 9న భారతదేశమంతటా అత్యంత జాతీయ గౌరవప్రదంగా, దేశభక్తి స్ఫూర్తితో నిర్వహించబడుతుందని అన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి, గిరిజన హక్కులను కాలరాస్తున్న జమీందారీ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా చోటానాగ్‌పూర్, పీఠభూమి ప్రాంతంలో "ఉల్గులాన్" మహా తిరుగుబాటు ఉద్యమ శంఖారావాన్ని పూరించిన ఉద్యమాల పురిటి గడ్డ భీర్సా ముండా అని తెలిపారు, అడవి బిడ్డల హక్కుల కోసం పోరాడిన మరవీరుడు, జానపద నాయకుడు భగవాన్ బిర్సా ముండా 1900 జూన్ 9న రాంచీ జైలులో బ్రిటీష్ వారి బంధీగా ఉన్న సమయంలో కేవలం 24 ఏళ్ల పిన్న వయస్సులోనే అమరత్వంలోకి అడుగుపెట్టారని వివరించారు. భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో మరియు గిరిజన హక్కుల ఉద్యమాలలో బిర్సా ముండా ప్రస్థానం ఒక అద్భుతమైన సువర్ణ అధ్యాయంగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. జార్ఖండ్‌లోని ఒక సామాన్య గిరిజన తెగలో జన్మించిన ఆయన, అడవులపై గిరిజనులకు గల సాంప్రదాయ హక్కులను రక్షించడం కొరకు జల్-జంగిల్-జమీన్ నినాదంతో సాయుధ తిరుగుబాటును నడిపించారని అన్నారు. గిరిజనులు ఆయనను కేవలం ఒక విప్లవకారుడిగానే కాకుండా, తమను రక్షించడానికి వచ్చిన దైవ స్వరూపంగా భావించి ధరతీ అభ లేదా భగవాన్ అని సగర్వంగా పిలుచుకునే వారని అన్నారు. జూన్ 9న ఆయన వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకుని, ఆదివాసులకు ముండా యొక్క గొప్పతనాని ,తెలిపారు ఈ వర్ధంతి సభలో ఆదివాసీ యువత పూనెం శ్రీకాంత్, అర్జున్, నవీన్, అక్షిత్, కృష్ణ, సబక రాజు, రామారావు, మహిళలు ఆ అనూమయమ్మ, భద్ర, నర్సమ్మ, సోని, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను నీరుకుళ్ళ నుండి తరలించవద్దు

### గ్రామ సర్పంచ్ ప్రజలు విద్యార్థులు మేధావులు స్థానిక ఎమ్మెల్యేకు వేడుకోలు



**ఆత్మకూర్, జూన్ 9 (జనం సాక్షి):** ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళలోప్రభుత్వ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా ఎంపిక చేయడంలో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కృషిని మూడు గ్రామాల ప్రజలు నీరుకుళ్ళ, పెంచికలపేట, కేశవాపురం ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ ఆనందాన్ని ఆహ్వానించక ముందే మండల అధికారులు మన పాఠశాలను పరిశీలన చేసి కేవలం మూడు ఎకరాల వరకే ఉంది అనే తేల్చెప్పి ఇక్కడ సరిపడా స్థలం లేదని మన పాఠశాలను మండలంలోని పెద్దాపూర్ గ్రామపంచాయతీకి తరలిస్తున్నామని ప్రచారం జోరుగా జరుగుతుంది. ఇందులో వాస్తవంతో నిజమెంతో తెలియదు అక్కడ అధికారులు హడావిడి చేసి సర్వ చేస్తున్నాం అని చెప్పడం జరిగింది. ఏది ఏమైనా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను నీరుకుళ్ళ గ్రామపంచాయతీలోని ఉన్న పాఠశాలలో నిర్వహించాలని దానికి సరిపడా స్థలాన్ని గ్రామస్తులు గ్రామ పంచాయతీ సిబ్బంది అందరం కలిసి ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మన శాసనసభ్యులు పెద్దలు రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ తీసుకొని వెంటనే అధికారులకు, తడక శ్రీనివాస్ గౌడ్, పొనుగోటి సత్యనారాయణ, మేడ ప్రవీణ్, ఎన్నపురెడ్డి నాగరాజు, మానగాని శంకర్, అర్షం కుమారస్వామి (అన్నదాత) అంకతి రాజు, అర్షం అనిల్, సీనియర్ జర్నలిస్ట్ కోల రాజేందర్, వంగేటి ప్రభాకర్, తదితరులందరూ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకానికి ఇచ్చే నిధులను కేంద్రమే భరించాలి



**వరంగల్ ఎంజీఎం,జూన్ 9(జనంసాక్షి):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గతంలో ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి కూలీలకు ఉండే హక్కులను హరించి వేసిందని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు అన్నారు. ఈరోజు పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం కరువు నివారణ చర్యలు చేపట్టాలని దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు చేసిన ఆందోళన ఫలితంగా 2005 సంవత్సరంలో నాటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను తీసుకువచ్చిందన్నారు. మోడీ ప్రభుత్వం సవరణల పేరుతో ఈ చట్టాన్ని రద్దుచేసి విబి జి రాంజీ అనే నూతన చట్టమును గత సంవత్సరం డిసెంబర్ నెలలో పార్లమెంటులో ఆమోదించి అమలుకు పూనుకుంటున్నది. గత చట్టంలో ఉపాధి హామీ పనులకు నిధులను మొత్తం కేంద్రమే భరించేదని ఈ చట్ట ప్రకారం కేంద్రము 60 శాతం రాష్ట్రం 40% నిధులు భరించాలని చెప్పడం అంటే క్రమక్రమంగా ఈ పథకాన్ని ఆపివేయడమే కేంద్రం యొక్క ఉద్దేశమని ఆయన ఆరోపించారు. ఇప్పటికే మోడీ ప్రభుత్వం తమ పార్టీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ నిధులు మంజూరు చేసి ఇతర పార్టీల ప్రభుత్వాలకు తక్కువ నిధులు కేటాయిస్తున్నదని అన్నారు. రాజ్యాంగపరంగా రాష్ట్రాలకు ఉండే అధికారాలను క్రమక్రమంగా తగ్గిస్తూ ఉన్నదని ఈ స్థితిలో ఈ పథకం అమలు కాకుండా చేయడమేనని ఆయన అన్నారు. గతంలో గ్రామ పంచాయతీల ద్వారా ఏ పనులు చేపట్టాలో నిర్ణయించుకునే అధికారం పాలకవర్గానికి కొంత అవకాశం ఉండేదని ఈ నూతన చట్ట ప్రకారం కేంద్రం చెప్పిన ప్రకారమే పనిచేసే పరిస్థితి దాపురించిందన్నారు. ఈ చట్టం ద్వారా కరువు పని కూలీలకు జరిగే అన్యాయానికి వ్యతిరేకంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# బిఆర్ఎస్ పోరాట ఫలితమే..వానకొండయ్య గుట్ట క్వారీ లీజు రద్దు

## పల్లా సుందర్ రాంరెడ్డి



**పాలకుర్తి/ దేవరుప్పుల జూన్ 09 (జనంసాక్షి)** జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం కడవెండి గ్రామ శివారులోని వానకొండయ్య గుట్ట క్వారీ లీజు రద్దు. బిఆర్ఎస్ పోరాట ఫలితమేనని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకుల పోరాట ఫలితంగానే వానకొండయ్య గుట్టలో మైనింగ్ పనులు రద్దయ్యాయని తెలిపారు. 2018లో ఆన్‌లైన్ ద్వారా అనుమతులు తీసుకుని ఇప్పుడు మైనింగ్ కార్యకలాపాలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో మైనింగ్ పనులను అనుమతించ లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో కమిషన్ల కోసం మైనింగ్‌కు అనుమతులు ఇస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. స్కాములు, కమిషన్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఆరోపించారు. ప్రజల సమస్యలపై పోరాటం చేసిన బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని ఆయన అన్నారు. వానకొండయ్య జాతర అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోటి రూపాయల నిధులు తీసుకొచ్చామని చెప్పారని, ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేశారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాట ఇచ్చి నెరవేర్చిన మాదారం సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్



**తాండూర్, జూన్ 09( జనం సాక్షి)** ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు మాదారం గ్రామపంచాయతీ పరిధిలో త్రాగు నీటి అవసరాల కోసం నూతన బోర్ వేల్ పనులు మంగళవారం పనులు ప్రారంభం అయ్యాయి. డి ఎం ఎఫ్ టి నిధుల నుండి బోర్ వేల్ కు గౌరవనీయులు డిసిసి ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి కృషి వల్ల గౌరవ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి గారి సహకారంతో నిధులు మంజూరు అయ్యాయి. దీనికి సంబంధించిన పనులను డిసిసి ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి మరియు గౌరవ సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ కొబ్బరి కాయలు కొట్టి పనులను ప్రారంభించారు. నూతన బోర్ వేల్ మంజూరు అవ్వడం వలన స్థానిక ప్రజల్లో ఆనందాలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మణ్ గారు మరియు ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి గారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చినమేరకు నిత్య అవసరాల కోసం బోర్ వేల్ మంజూరు చేస్తామని చెప్పి చేయించడం జరిగింది అని అన్నారు. దీనికి మన గౌరవ ఎమ్మెల్యే గడ్డం వినోద్ గారు పూర్తిగా సహకరించారని డి.ఎం.ఎఫ్.టి నిధులు మంజూరు చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీలయపల్లి సర్పంచ్ పులవేణి తిరుపతి ఉప సర్పంచ్ రా పల్లె సత్తి వార్డు సభ్యులు కత్తర్ల రవి కాంగ్రెస్ నాయకులు వీసా శంకర్ భూత్కూరి కమలాకర్ తోటపల్లి ఎల్లయ్య రాజా రామ్ చందర్ ఓరుగంటి సుధాకర్ గోన శ్రీనివాస్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# మెడికల్ కాలేజీకి నూతన ప్రిన్సిపల్ నియమించారు




**నర్సంపేట జూన్ 9 ( జనం సాక్షి)** నర్సంపేట పట్టణంలోని జిల్లా స్థాయి మెడికల్ కాలేజీకి నూతన ప్రిన్సిపల్ గా డా. సంధ్య నియమితులయ్యారు. మంగళవారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి స్టాఫ్ ఏడీ సాజిద్ అలీ, ఆఫీస్ సూపరెండెంట్ , టీ. ఎన్.జీ.ఓ స్టేట్ ఈసీ మెంబర్ ఎండీ. మొయిజుద్దీన్ , ఆఫీస్ సూపరెండెంట్ రవీందర్ .తదితరులు నూతన ప్రిన్సిపల్ కి బొకే అందజేసి ఆహ్వానించారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే దుకాణాలు సీజ్

- పీడి యాక్ట్ అమలు చేస్తాం
- వ్యవసాయ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ టీం



**కాటారం, జూన్ 9 ( జనం సాక్షి):** నకిలీ విత్తనాలు విక్రయిస్తే దుకాణాలను సీజ్ చేస్తామని కాటారం మండల వ్యవసాయ అధికారిని పూర్ణిమ హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని పలు ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమెతోపాటు వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ, పోలీసు యంత్రాంగం, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీం తనిఖీలలో పాల్గొన్నారు. నకిలీ విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు విక్రయించినట్లయితే పీడీ యాక్ట్ అమలు చేస్తామని పేర్కొన్నారు. రైతులకు కొనుగోలు చేసిన వస్తువులకు సంబంధించిన రసీదులను అందజేయాలని సూచించారు. రైతులకు సకాలంలో ఎరువులు యూరియా బస్తాలను పంపిణీ చేయాలని పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు కలిగించినట్లయితే ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా చట్టపరమైన చర్యలు చేపడతామని దుకాణదారులకు తెలిపారు.

# పాఠశాల ఉన్నతీకరణ కొరకు అడిషనల్ డైరెక్టర్‌కు వినతిపత్రం



**దస్తూరాబాద్, జూన్ 06 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని రేవోజిపేట్ ప్రాథమికోన్నత పాఠశాలను 10 వ తరగతి వరకు ఉన్నతికరన చేయాలని కోరుతూ అడిషనల్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని సర్పంచ్ కోలా మహేష్ తెలిపారు. సర్పంచ్ పాఠశాల గురించి వివరించి అక్కడ ఉన్న విద్యార్థులు పై చదువులకు పక్క గ్రామానికి వెళ్తున్నారని, పాఠశాలను ఉన్నతికరణం చేయడం వల్ల విద్యార్థుల ఉన్నత చదువులకు ఉపయోగం అవుతుంది ఆయనకు తెలిపామని చెప్పారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు అడిషనల్ డైరెక్టర్ ను శాలువాతో సన్మానం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయుడు మహేష్, ఉపసర్పంచ్ కిషోర్, లోక శరత్ రెడ్డి, గోపి, శ్రీనివాస్, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పాఠశాలలో 10 శాతం విద్యార్థుల ప్రవేశాల పెరుగుదల సాధించాలి

- జీరో పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి
- 12 మంది నుంచి 120 మందికి పెరిగిన చిన్నబోయినపల్లి పాఠశాల నమోదు ఆదర్శనీయం
- పాఠశాలల పునఃప్రారంభానికి ముందే అన్ని సౌకర్యాలు సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు ప్రతినిధి, జూన్ 09(జనంసాక్షి) :** ప్రతి పాఠశాలలో 10 శాతం విద్యార్థుల ప్రవేశాల పెరుగుదల సాధించాలని, జీరో విద్యార్థుల పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని,12 మంది విద్యార్థుల నుంచి 120 మంది విద్యార్థులకు పెరిగిన చిన్నబోయినపల్లి పాఠశాల నమోదు ఆదర్శనీయమని, పాఠశాలల పునఃప్రారంభానికి ముందే అన్ని సౌకర్యాలు సిద్ధం చేయాలి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. 2026-27 విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు పెంపు, విద్యా నాణ్యత మెరుగుదల, ఎఫ్ ఎల్ ఎన్ మిషన్, ఎఫ్ ఆర్ ఎస్ హాజరు, బడిబాట కార్యక్రమం నిర్వహణ, పాఠశాలల పునఃప్రారంభ ఏర్పాట్లపై మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యాశాఖ అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పాఠశాలలో 10 శాతం మేర విద్యార్థుల ప్రవేశాలు పెరిగేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేస్తూ బడిబాట కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.జిల్లాలోని జీరో పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల నమోదుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా పాఠశాల వయస్సు పిల్లలను గుర్తించి వారందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండలాల వారీగా పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సంఖ్య, కొత్తగా నమోదైన విద్యార్థుల వివరాలు, బడిబాట కార్యక్రమం పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రవేశాల పెంపు కోసం ప్రతి పాఠశాల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ మిషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల్లో ప్రాథమిక చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పాఠశాలను విద్యాశాఖ అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, బోధన, హాజరు, మౌలిక సదుపాయాల పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు విధుల నిర్వహణలో సమయపాలన పాటించాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేలోపు తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్యం, శానిటేషన్, విద్యుత్, ఫర్నిచర్, పరిశుభ్రత తదితర అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన విద్యా వాతావరణం కల్పించాలని అన్నారు. చిన్నబోయినపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను 12 మంది నుంచి 120 మందికి పైగా పెంచడంలో విశేష కృషి చేసిన కానిస్టేబుల్ ధూపాటి సతీష్, గ్రామ సర్పంచ్‌ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించి నమోదు సంఖ్యను గణనీయంగా పెంచడం అభినందనీయమని పేర్కొన్నారు. వారి కృషి జిల్లాలోని ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థుల నమోదు పెంపు, విద్యా నాణ్యత అభివృద్ధి, పాఠశాలల సమగ్ర అభివృద్ధికి ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కొప్పుల మల్లేశం, డిఎమ్ హెచ్ఓ గోపాలరావు, మున్సిపల్ కమిషనర్ సంపత్, డిఐఈఓ,అన్ని మండలాల ఎంఈఓ లు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



**తాండూర్, జూన్ 09( జనం సాక్షి) :** తాండూరు మండలం గోపాల్ నగర్ గ్రామ పంచాయతీలో సైడ్ డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం ఉన్నందున ముందుగానే పరిశుద్ధంగా ఉండాలని డ్రైనేజీ పనులు ప్రారంభించామని అన్నారు ఈ కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్ మరియు గోపాల్ నగర్ సర్పంచ్ గాట్ల నర్సయ్య మరియు పంచాయతీ కార్యదర్శి సౌందర్య,మాజీ సింగిల్ విండో చైర్మన్ గట్టు మురళీధర్ రావు,ఉప సర్పంచ్ సునీత రామ్మోహన్ ,వార్డు సభ్యులు బుర్రా బాయక్క,గజ్జల సత్యనారాయణ, మేడి శంకర్,గాజుల తిరుపతి,ఒజ్జల జనార్దన్,కోటి భీమయ్య,రావుల రాజయ్య, గాట్ల పోషం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ బైక్ ర్యాలీని ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

- ఉప ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికిన ఎంపీ



**స్టేషన్ ఘన్పూర్, జూన్ 09 ( జనం సాక్షి ) :** ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పర్యటన సందర్భంగా పార్టీశ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్య కర్తలతో కలిసి ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మె ల్యే కార్యాలయం నుండి నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ ని డాక్టర్ కడియం కావ్య పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొ నడంతో ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. చిల్పూర్ మండలం పల్లగుట్టలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి తొలిసారిగా విచ్చేసి న ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వా నించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు, అధికారులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పేరుకుపోతున్న మురుగు కాలువల్లో చెత్తాచెదారం

**ఎల్కతుర్తి (జనంసాక్షి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో మురికి కాలువలో చెత్త చెదరముతో నిండి పోతుంది వర్ష కాలమును దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు సిబంధితో అప్రమత్తంగా నిలిచారు వివిధ గ్రామాల్లో 90 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్లు మురికి కాలువలను శుభ్రం చేస్తూ గ్రామ సర్పంచులు కార్యదర్శి లు ముందు జాగ్రత్తగా పనులను చేపట్టి పేరుకుపోయిన చెత్తను తొలగించడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు మండల కేంద్రములో సర్పంచి లావణ్య కార్య దర్శి శ్రీనివాస్ వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## దేవిలాల్ తండాలో దుర్గమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**పర్వత గిరి జూన్ 9(జనం సాక్షి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం పరి ధిలోని దేవి లాల్ తండాలోని గిరిజన సోదర సోదరీమణుల ఆహ్వానం మేరకు నేడు నిర్వహిస్తున్న దుర్గమ్మ పండుగ వేడుకల్లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కె.ఆర్. నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

# నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- దేవాదుల ప్రాజెక్టుతో నియోజకవర్గంలో లక్ష ఎకరాలు సాగులోకి
- అత్యధిక వరి ధాన్యం దిగుబడి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే



**స్టేషన్ ఘన్పూర్, జూన్ 9 (జనంసాక్షి) :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో సబ్ స్టేషన్ల నిర్మాణంతో లో వొల్టేజ్ సమస్యలు తీరడంతో పాటు వ్యవసాయ, గృహ అవసరాలకు నాణ్యమై న విద్యుత్ అందుబాటులోకి వచ్చి వెలుగులు విరజిల్లనున్నాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘన పూర్ నియోజకవర్గ పరిధిలో రూ. 60.62 కోట్ల వ్యయంతో విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటి సారి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయం నుండి పల్లగుట్ట వరకు ర్యాలీగా వెళ్లి సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు.ఇందులో భాగంగా 132/33 కేవీ పీచర సబ్ స్టేషన్ 43.92 కోట్లు, వేలేరు మండలంలోని పీచరలో 2x10/16 ఎంవీఏ సామర్థ్యంతో నిర్మించిన 132/33 కేవీ సబ్ స్టేషన్‌ను, 33/11 కేవీ కొండాపూర్ సబ్ స్టేషన్ 2.50 కోట్లు,33/11 కేవీ సాగరం సబ్ స్టేషన్ 2.29 కోట్లు,33/11 కేవీ కుర్చపల్లి సబ్ స్టేషన్ 2.25 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనుల శిలాఫలకా లను అలాగే చిల్పూర్ మండల పరిధిలో 9.66 కోట్ల వ్యయంతో మూడు నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణానికి, పల్లగుట్ట 33/11 కేవీ సబ్ స్టేషన్ 3.25 కోట్లు, లింగంపల్లి 33/11 కేవీ సబ్ స్టేషన్ 2.81 కోట్లు, నష్కల్ 33/11 కేవీ సబ్ స్టేషన్ 3.60 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అభి వృద్ధి పనుల శిలాఫలకాలకు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క శంకు స్థాపన చేశారు.అదే విధంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో107 స్వయంసహాయక సంఘా ల మహిళలకు స్త్రీ నిధి రుణాల కింద 3,07,00, 000 రూపాయల చెక్కులను, అలాగే బ్యాంకు లింకేజ్ కింద 407 స్వయం సహాయక సంఘాల 32,89,96,000 రూపాయలచెక్కులను మహిళల కు అందజేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, తెలంగా ణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయి ని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, భూపాల్ పల్లి ఎమ్మెల్యే శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, పాలకుర్తి ఎమ్మెల్యే మామి డాల యశస్వినీ రెడ్డి,కుడా చైర్మన్, డిసిసి అధ్యక్షు డు, హనుమకొండ జిల్లా ఇనుగాల వెంకట్రాం రెడ్డి, జనగామ జిల్లా డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సియండి ట్రాన్స్‌కో డి. కృష్ణ భాస్కర్, సియండి టీజీఎన్‌పిడిసిఎల్ కర్నాటి వరుణ్ రెడ్డి, కమీషనర్ ఆఫ్ పోలీసు సన్ ప్రీత్ సింగ్,డిసిపి రాజమహేంద్ర నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజో డు రాంబాబు, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య రెడ్డి, చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, పల్లగుట్ట గ్రామ సర్పంచ్ ఎనగందుల నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెరువు మట్టి అమ్ముకుంటున్నారు!

- అనుమతి లేకుండానే ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మట్టి తరలింపు
- బొల్లికుంటలో కొందరి ఇష్టారాజ్యం..!



**వరంగల్ బ్యూరో, జూన్ 09 (జనం సాక్షి) :** అటు ఇరిగేషన్ అధికారులు, ఇటు రెవెన్యూ అధికారుల ఎలాంటి అనుమతి లేకుండానే చెరువులోని మట్టిని అక్రమంగా తరలిస్తూ లక్షలు సంపాదిస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ విషయంలో అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారా అనే అనుమానం కలుగుతుంది. వివరాల్లోకి వెళితే.. కిల వరంగల్ మండలం బొల్లికుంట గ్రామానికి చెందిన అప్పలోను కుంట చెరువు లో గ్రామంలోని స్థానిక లీడర్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొందరు ఇందిరమ్మ ఇండ్ల పేరు చెప్పి జెసిబిల సహాయం తో ట్రాక్టర్ల ద్వారా మొరం,మట్టి ని తరలిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణం కోసం మొరం దొరికక ఇబ్బందులు పడుతుంటే, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కు సహాయం దిశగా అడుగులు వేశారు.ప్రత్యేక చొరవ తీసుకుని మాట సహాయం చేశారు.అదే అదునుగా భావించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు 2 జెసిబిలు దాదాపు 30 పైన ట్రాక్టర్ల తో అప్పలోను కుంట చెరువు లో మొరం తోడేస్తూ ట్రిప్ కు 800 నుండి 1000 రూపాయల వరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి వసూళ్లు చేస్తున్నట్టు సమాచారం.